
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఆదివారం 15-11- 2026 సంపుటి : 6 సంచిక : 268 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

కవితను బహిష్కరించినందుకు కేసీఆర్‌కు

హృదయపూర్వక ధన్యవాదాలు



- కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థగా టీఆర్ఎస్ పనిచేస్తోందిలిలి
- రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికార పక్షం దోపిడీలిలి
- కేటీఆర్, హరీశ్‌రావుపై కవిత విమర్శలు ఎందుకు?లిలి
- విజిలెన్స్ నివేదికలు కవితకు ఎలా చేరాయి
- ఆధారాలతో ప్రజల ముందుకు వస్తా.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఆతిథ్య నిర్వహణలో భేష్..

జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు సీఎం పురస్కారం.

- సీఐఐ భాగస్వామ్య సదస్సులో అద్భుత ఆతిథ్య సేవలు
- వేలాది మంది జాతీయ, అంతర్జాతీయ అతిథులకు పకడ్బందీ విందు ఏర్పాట్లు
- భోజన ఏర్పాట్లలో ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షణ
- ఆంధ్రా సంప్రదాయ వంటకాల రుచులకు విదేశీ దౌత్యవేత్తల ప్రశంసలు
- ఆతిథ్య నిర్వహణలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ప్రతిభ



వైద్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

దేశమంతా తెలంగాణ వైపు చూసేలా అభివృద్ధి

ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల విస్తరణ

పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్‌కు శంకుస్థాపన



- రాష్ట్రంలో త్వరలో మరిన్ని ఆసుపత్రులు
- పోషకాహార లోపంతో తగ్గుతున్న మానవ ఆయుష్షు
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు ప్రజల క్యూ
- పెట్టుబడులకు తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతోంది
- హైదరాబాద్‌కు ఓఆర్ఆర్ గొప్ప వరం
- 2047 నాటికి దేశంలోనే తెలంగాణ అగ్రస్థానం

హైదరాబాద్ **అభ్యుదయం**

వైద్య రంగంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్ నిర్మాణానికి శనివారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్ మాస్టర్ ప్లాన్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలోనే మరిన్ని హాస్పిటల్స్ రాబోతున్నాయని చెప్పారు. ఆహార కొరత లేదు..కానీ తినే ఫుడ్‌లో న్యూట్రిషన్ కొరత ఉందన్నారు. మన లైఫ్ టైం 70 ఏళ్లకు తగ్గిపోయిందన్నారు. ప్రజలు ఉత్తమ వైద్యం కోసం హైదరాబాద్ వైపు చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌కు గొప్ప వరం ఓఆర్ఆర్‌దేశంలోని ఏ రాష్ట్రంతోనూ తెలంగాణకు పోటీ లేదని సీఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్‌కు గొప్ప వరం ఓఆర్ఆర్ అని చెప్పారు. పెట్టుబడిదారులు తెలంగాణకు క్యూ కడుతున్నారని పేర్కొన్నారు. 2047లోపు దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలుస్తుందన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేస్తామని సీఎం చెప్పారు.

చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల ముసుగులో అక్రమ వ్యాపారం



- దుబాయ్ నుంచి భారీగా ఇ-సిగరెట్ల దిగుమతి
- గుడిమల్కాపూర్, మాదాపూర్ కేంద్రంగా దందా
- ప్రధాన నిందితుడితో పాటు ఐదుగురు వర్కర్ల అరెస్ట్
- రూ.7.06 లక్షల విలువైన ఇ-సిగరెట్లు స్వాధీనం
- స్కూటర్, మొబైల్ ఫోన్లు, పేటీఎం మెషిన్లు సీజ్
- విదేశీ సరఫరాదారు షరీఫ్ కోసం పోలీసుల గాలింపు

మిగతా 2లో



చ్చితంగా, పూర్తి నమ్మకంతో చెబుతున్నాం..

సిద్ధాంతంతోనే బీజేపీని ఓడిస్తాం

- ఇప్పటికే మోదీ, అమిత్ షాలో ఓటమి భయం చూశాం
- 2014 ఎన్నికల్లో కోట్లు కుమ్మరించి.. సరికొత్త ప్రచార పద్ధతులు, నాటకీయ రాజకీయ వ్యూహాలను తెరపైకి తీసుకొచ్చారు
- అర్థం చేసుకోవడానికి దశాబ్దం పట్టింది.. కారణాలను గుర్తించాం
- ఎన్నికల్లో డబ్బు ప్రభావం చూపుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది
- రాజకీయాల్లో దశాబ్దంగా నెలకొన్న సంక్షోభానికి ఇదే కారణం
- రాజకీయ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన సమయమిదే
- భారత్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- మమ్మల్ని ఆపగలమని అనుకుంటే అది వారి భ్రమే రేవంత్ రెడ్డి

హైదరాబాద్, **అభ్యుదయం**"ద్వేషించం.. అసహ్యించుకోం.. అణచివేయం.. అవమానించం.. విద్వేషం, హింస లేకుండా.. ప్రేమ, కరుణ, సత్యం, అహింసలే మేము ఎంచుకున్న మార్గం, సిద్ధాంతంతోనే బీజేపీని ఓడిస్తాం. కచ్చితంగా, పూర్తి నమ్మకంతో చెబుతున్నాం. రానున్న ఎన్నికల్లో మోదీని ఓడిస్తాం. ఇది ఇప్పటికే నిశ్చయమైపోయింది" అని కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

- మిగతా 2లో పేజీలో

గాంధీ కుటుంబం మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది

- కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక చట్టం
- గిగ్ వర్కర్లకు బీమా భరోసా
- డేటాపై కార్మికులకే అధికారం
- సంక్షేమ బోర్డు ద్వారా నేరుగా ఆర్థిక ప్రయోజనాలు
- కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- కార్మికుల శ్రమతో అంబానీ, అదానీలకు మాత్రమే లాభాలు దక్కుతున్నాయి
- కార్మికుడి శ్రమకు తగిన ఫలితం కల్పించాలనేది కాంగ్రెస్ సిద్ధాంతం
- గిగ్ వర్కర్స్ సామాజిక భద్రత, సంక్షేమ పథకాల ఆవిష్కరణ

గిగ్ కార్మికుల సభలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

హైదరాబాద్:



అభ్యుదయంకార్మికులను బానిసలుగా మార్చడమే బీజేపీ--ఆర్ఎస్ఎస్ లక్ష్యమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. కార్మికులతో 24 గంటలు పనిచేయించి వారి శ్రమతో అంబానీ, అదానీ వంటివారి సంస్థలకు లాభాలు అందించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ శనివారం జయభేరి గ్రౌండ్స్‌లో జరిగిన గిగ్ వర్కర్స్ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ముందుగా తెలంగాణ గిగ్ వర్కర్స్ సామాజిక భద్రత, సంక్షేమ పథకాలను ఆవిష్కరించారు. అనంతరం గిగ్ వర్కర్లనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు.

- మిగతా 2లో పేజీలో



వ్యక్తిగత విమర్శలకు దిగడం లోకేష్ బాధ్యతారాహిత్యం

-ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.12,400 కోట్లు
-రెండున్నరేళ్లలో చెల్లించింది కేవలం రూ.2,800 కోట్లే
-వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి జి.శేఖర్‌రెడ్డి



నీటి ప్రయోజనాలపై ప్రధాని మోదీని నిలదీస్తారా?

- సమ్మక సారలమ్మ డీపీఆర్‌ను వెనకి పంపడం అన్యాయం: హరీశ్‌రావు
- 968 టీఎంసీల హకుపై ప్రధాని నుంచి హామీ తేవాలి
- ఇచ్చంపల్లి కాదని పోలవరం నుంచి ప్రాజెక్ట్ చేపడితే సహించం
- తెలంగాణ నీటి హకుల కోసం బీఆర్ఎస్ మరో ప్రజా ఉద్యమం
- రేవంత్, ఉత్తమ్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, మరోసారి ఢిల్లీకి వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలంగాణ నీటి ప్రయోజనాలపై ప్రధాని మోదీని నిలదీస్తారా? లేక తలవంచి మౌనంగా తిరిగి వస్తారా? అని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. నీళ్ల విషయంలో కాంగ్రెస్ సర్కార్

చ్చితంగా, పూర్తి నమ్మకంతో చెబుతున్నాం.. సిద్ధాంతంతోనే బీజేపీని ఓడిస్తాం

న్యూఢిల్లీతోపాటు పలు ప్రాంతాల్లో నిరసనలతో మోదీ, అమిత్ షాల్లో ఓటమి భయాన్ని ఇప్పటికే చూశామన్నారు. దేశంలో ఫాసిస్టు శ క్తులను ఓడించడానికి ప్రగతిశీల శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. భారత్ సమ్మిట్ 2.0 ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన ప్రసంగించారు.

"ఫాసిస్టు ధోరణులు కలిగిన రాజకీయ శక్తులను కోపం, ద్వేషం, హింసతో ఎదుర్కోలేము. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయ పార్టీల మధ్య కాదు. ఇది భిన్నమైన రెండు భావజాలాల మధ్య జరుగుతున్న సంఘర్షణ. ఒకవైపు, తమకే అన్నీ తెలుసని, ఎదుటివారి మాట వినకుండా గట్టిగా అరుస్తూ ఆధిపత్యం చెలాయించే శక్తులు ఉన్నాయి. మరోవైపు ప్రశ్నించేతత్వం, వినే స్వభావం, సానుభూతి, వినయంతో వ్యవహరించే సమూహం ఉంది. సమాజంలోని ఆ చిన్న సమూహం తమకన్నీ తెలుసని, ప్రతి దానికీ తమ వద్దే సమాధానాలున్నాయని భావిస్తుంది. మెజారిటీ ప్రజలు మాత్రం ప్రశ్నిస్తూ, ఇతరుల అభిప్రాయాలను వింటూ, అవసరమైతే తమ తప్పులను దిద్దుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ రెండు వర్గాల మధ్యే అసలు పోరాటం జరుగుతోంది" అని వివరించారు.

వ్యాపార, విద్యా, రాజకీయ రంగాల్లోనూ తమకే అన్నీ తెలుసనే భావనతో వ్యవహరించే వ్యక్తులు ఉంటారని, రాజకీయాల్లో ఇటువంటి ధోరణినే ఫాసిజంగా పరిగణిస్తామని వ్యాఖ్యానించారు. గత దశాబ్ద కాలంగా ఇటువంటి శక్తులు బలంగా చలామణి అవుతున్నాయని, విశాల ప్రజానీకం జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోలేక అయోమయానికి గురైందని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా లౌకిక, ప్రగతిశీల ఉద్యమాలకు ఫాసిస్టు రాజకీయ శక్తుల నుంచి సవాళ్లు ఎదురవుతున్నాయని, ప్రేమ, కరుణ, సత్యం, అహింస, పరస్పర గౌరవం పునాదులుగా కొత్త ప్రపంచ వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహాత్మా గాంధీ బోధించిన అహింస, సత్యం అనే ఆయుధాలతో ముందుకు వెళుతున్నామని, ప్రస్తుత, భావి తరాల కోసమే పోరాటం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన పలువురు ప్రతినిధులకు క్షమాపణలు కోరుతూ.. వీరిని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుందని, దేశంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా కొందరు రాలేకపోయారని విచారం వ్యక్తం చేశారు.



చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల ముసుగులో అక్రమ వ్యాపారం

హైదరాబాద్, నవంబరు 14: నగరంలో నిషేధిత ఇ-సిగరెట్ల అక్రమ వ్యాపారం గుట్టును గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. గుడిమల్కాపూర్, మాదాపూర్ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఈ అక్రమ దందాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నానాల్ నగర్‌లోని ఒలివ్ ఆసుపత్రి సమీపంలో ఉన్న 'స్మోక్ వాల్ట్' షాపుపై గొల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. చాక్లెట్లు, హుక్కా పాట్స్ విక్రయాల వ్యాపారం ముసుగులో నిషేధిత ఇ-సిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అబ్దుల్లా అర్షద్‌తో పాటు మరో ఐదుగురు వర్కర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్‌లో ఉంటున్న తన స్నేహితుడు షరీఫ్ సహకారంతో బల్క్ పరిమాణంలో ఇ-సిగరెట్లను నగరానికి తెప్పించి, ఇక్కడి వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గుడిమల్కాపూర్‌తో పాటు మాదాపూర్ ప్రాంతాల్లోనూ ఈ అక్రమ వ్యాపారాన్ని విస్తరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. దాడుల సందర్భంగా నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 7,06,800 విలువైన వివిధ రకాల నిషేధిత ఇ-సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 1,000 రాజదీ పేపర్లు, ఏడు మొబైల్ ఫోన్లు, అక్రమ సరఫరాకు ఉపయోగిస్తున్న సుజుకి యాక్సెస్ 125 స్కూటర్ (ం+-08-ూ+-9032), రెండు పేటీఎం స్వైపింగ్ మెషిన్లను సీజ్ చేశారు. విదేశాల నుంచి ఇ-సిగరెట్లను బల్క్‌గా తెప్పించి నగరంలో విక్రయిస్తున్న ఈ ముఠా కార్యకలాపాలపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో దీమో 223, ాజుజ యాక్ట్-2019 కింద కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడికి సహకరిస్తూ దుబాయ్ నుంచి ఇ-సిగరెట్లను సరఫరా చేస్తున్న షరీఫ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

రాష్ట్రాడు బాధితురాలి ఆరోగ్యంలో మెరుగుదల

-మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, : రాష్ట్రాడు బాధితురాలి ఆరోగ్య పరిస్థితి రోజురోజుకూ మెరుగుపడుతోందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్రాడు బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సత్యకుమార్ స్పందించారు. బాధితురాలి రక్తహీనత సమస్య తగ్గుముఖం పడుతోంది. హీమోగ్లోబిన్ స్థాయి 9.5కు చేరింది. గతంలో 174గా ఉన్న సీఆర్‌పీ స్థాయి ప్రస్తుతం 46. 38కు చేరింది. వెంటిలేటర్ సహాయం లేకుండానే ఆక్సిజన్‌ను తీసుకుంటోంది. వైద్యుల సహాయంతో నెమ్మదిగా నడుస్తోంది.



నొప్పి, ఆందోళనను తగ్గించేందుకు వైద్యులు మందులతో పాటు ఫిజియోథెరపీని కూడా చేయిస్తున్నారు అని మంత్రి సత్యకుమార్ బాలిక ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు.

గాంధీ కుటుంబం మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది:సీఎం రేవంత్‌రెడ్డి

'కార్మికులు ఎండనకా వాననకా చెమటోడ్చి పనిచేస్తున్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్నప్పటికీ వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదు. గిగ్ కార్మీకులను కేవలం కార్మీకులుగా కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములుగా గుర్తించాలి. వారికి భద్రత, సామాజిక రక్షణ కల్పించాలని కాంగ్రెస్ గుర్తించింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా తెలంగాణ ప్రజాప్రభుత్వం కృషిచేస్తోంది. వారి హక్కుల పరిరక్షణ కోసమే గిగ్ పాలసీ తెచ్చింది. 21వ శతాబ్దంలో రెండు భిన్నమైన ఆలోచనా విధానాలు ఉన్నాయి. ఒకటి బీజేపీ--ఆర్ఎస్ఎస్ ఆలోచన, మరొకటి కాంగ్రెస్ ఆలోచన. బీజేపీ, ఆర్ఎస్ఎస్ గిగ్ కార్మీకులను వెట్టి కార్మికులుగా, సేవకులుగా మార్చేందుకు ప్రయత్నిస్తోంది. రోజంతా పనిచేయిస్తూ, ప్రమాదాల్లో గాయపడినా, ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోకుండా, మొత్తం లాభాలను కార్పొరేట్ సంస్థలకు దక్కేలా చేసింది. గిగ్ కార్మీకులు దేశానికి పునాది వంటివారని కాంగ్రెస్ భావించింది. వారిని భాగస్వాములుగా గుర్తించి, వారికి రక్షణ కల్పించాలన్నదే కాంగ్రెస్ విధానం. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ గిగ్ కార్మీకులకు అండగా ఉంటాయి'అని రాహుల్ చెప్పారు.

కార్మీకుల డేటాపై వారికే హక్కు

'ఈ శతాబ్దాన్ని డేటా శతాబ్దమని అంటున్నాం. గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఉబర్ వంటి సంస్థల కార్యకలాపాలన్నీ డేటా ఆధారంగానే సాగుతున్నాయి. అయితే గిగ్ కార్మికులు తమ పనికి సంబంధించిన సమాచారాన్ని ఇప్పటివరకు పూర్తిస్థాయిలో తెలుసుకునే అవకాశం లేకుండా పోయింది. తాము ఎన్ని డెలివరీలు చేశాం.. వాటికి ఎంత సమయం పట్టింది... ఎంత ఆదాయం వచ్చింది.. ఆ డబ్బు ఎప్పుడు చెల్లించారు.. తదితర వివరాలు కార్మీకులకు అందుబాటులో ఉండేవి కావు.శ్రమ వారిదే, డేటా వారిదే అయినప్పటికీ దానిపై వారికి నియంత్రణ లేకుండా పోయింది. కొత్త చట్టం ద్వారా కార్మీకులకు తమ డేటాపై హక్కు కల్పించాం. ప్రతి పని, ప్రతి డెలివరీ, ప్రతి లావాదేవీకి సంబంధించిన వివరాలను వారి మొబైల్ ఫోన్లలోనే చూసుకునే అవకాశం ఉంది. నగరాల్లో ఎండ, వాన తేడా లేకుండా బైక్‌లపై తిరుగుతూ డెలివరీలు చేస్తున్న గిగ్ కార్మీకులకు విశ్రాంతి తీసుకునేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వైపై సదుపాయంతో కూడిన విశ్రాంతి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.కార్మీకులకు భవిష్యత్తులో ఆర్థిక భద్రత, పింఛను సదుపాయం ఉండాలనే ఉద్దేశంతో ప్రతి లావాదేవీపై ఒక శాతం మొత్తాన్ని వారి సామాజిక భద్రత కోసం ప్రభుత్వం కేటాయించింది.

వ్యక్తిగత విమర్శలకు దిగడం లోకేష్ బాధ్యతారాహిత్యం

తాడేపల్లి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తల్లి చెల్లి అంటూ వ్యక్తిగత విమర్శలకు దిగడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జి.శేఖర్‌రెడ్డి మండిపడ్డారు. ఈ రెండున్నరేళ్లలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎంత ఉన్నాయి, ఇప్పటివరకు ఎంత చెల్లించారు, ఇంకా ఎంత చెల్లించాల్సి ఉందన్న ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం నారా లోకేష్‌కు లేదా అని నిలదీశారు. రూ.5 వేల కోట్లు చెల్లించామని గొప్పలు చెప్పుకుంటున్న లోకేష్ అందుకు సంబంధించిన బడ్జెట్ వివరాలు, నిధుల విడుదల ఆధారాలను ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం మానుకుని, విద్యార్థుల పక్షాన బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శేఖర్‌రెడ్డి హితవు పలికారు.

కుప్పం నుంచి కురుపాం వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను తరగతి గదుల్లోకి అనుమతించకుండా, పరీక్షలకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా, సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నారు. చిత్తూరులోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల ఒత్తిడిని తట్టుకోలేక ఇద్దరు పేద విద్యార్థినులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పరిస్థితి ఏర్పడింది. ఈ దారుణానికి బాధ్యత వహించాల్సింది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కాదా?ప్రచార ఆర్భాటాలకు మాత్రం వందల కోట్లు ఖర్చు చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు.చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద సుమారు రూ.9,100 కోట్లు, మూడు విద్యా సంవత్సరాలకు సంబంధించి వసతి దీవెన కింద రూ.3,300 కోట్లు కలిపి రూ.12,400 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. రూ.5 వేల కోట్లు ఫీజు బకాయిలు చెల్లించామని చెబుతున్న నారా లోకేష్ ఆ మాటలకు ఆధారాలు చూపించాలి. కాగ్ లెక్కల ప్రకారం 2024--25లో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించింది కేవలం రూ.1,771 కోట్లు మాత్రమే. మొత్తంగా రెండున్నరేళ్లలో చెల్లించింది మొత్తంగా విద్యార్థులకు రూ.9,600 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పుడు విద్యార్థుల చదువులకు అవసరమైన నిధులు విడుదల చేయకుండా వారి భవిష్యత్తుతో చంద్రబాబు, నారా లోకేష్ చెలగాట మాడుతున్నారు.

రూ. 5 వేల కోట్లు ఎవరికి చెల్లించావో చూపించాలి:

నిజంగా రూ.5 వేల కోట్లు చెల్లించి ఉంటే ఏ బడ్జెట్ నుంచి నిధులు విడుదల చేశారో, ఎప్పుడు చెల్లించారో ఆధారాలతో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము,

ధైర్యం నారా లోకేష్‌కు ఉందా? పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి జగన్‌గారు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన నారా లోకేష్ వ్యక్తిగత విమర్శలకు దిగడం సిగ్గుచేటు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై మాట్లాడకుండా కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకురావడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని జి.వీరశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు.

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక..!

చెందుతుందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ కారణంగా అండమాన్ నికోబార్ దీవుల్లో నవంబర్ 16 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని తెలిపారు.

మత్స్యకారులకు తీవ్ర హెచ్చరికలు

తుపాను నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబర్ 15వ తేదీలోగా సురక్షితంగా తీరానికి తిరిగి రావాలని స్పష్టం చేసింది. అలాగే, మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వెళ్లరాదని కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా నవంబర్ 17 వరకు అండమాన్ సముద్రంలోకి, నవంబర్ 15 నుంచి 18 వరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోకి, నవంబర్ 16 నుంచి 19 వరకు మధ్య బంగాళాఖాతంలోకి వేటకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని అధికారులు సూచించారు.ఇటీవలే 'అర్నాల్', 'మురసు' తుపానులు ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అనుభవాల దృష్ట్యా తాజా హెచ్చరికలను తీవ్రంగా పరిగణించి, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆతిథ్య నిర్వహణలో భేష్..

జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు సీఎం పురస్కారం..

శ్రీకాకుళం, విశాఖపట్నం (నవంబర్ 14):
ప్రతిష్టాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నంలో జరిగింది ఈ కార్యక్రమానికి తరలివచ్చిన వేలాది మంది జాతీయ, అంతర్జాతీయ అతిథులకు ఆతిథ్యం అందించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించి, అవార్డుతో సత్కరించారు.సదస్సు ప్రాంగణంలో వివిధ దేశాల నుంచి విచ్చేసిన దౌత్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులకు భోజనాల విషయంలో ఎక్కడా ఏ చిన్న అసౌకర్యం తలెత్తకుండా, ఒక్క విమర్శకూ తావులేకుండా ఆయన పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మన సంప్రదాయ ఆంధ్రా వంటకాలను ఎంతో రుచికరంగా, నాణ్యతతో అందించడంతో చాలామంది విదేశీ దౌత్యవేత్తలు, అతిథులు విందు అద్భుతంగా ఉందంటూ ప్రశంసలు కురిపించారు. మన ఆతిథ్య వైభవాన్ని ప్రపంచ దేశాల ప్రతినిధులకు పరిచయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.
సమయస్ఫూర్తితో, సమర్థవంతమైన ప్రణాళికతో విందు ఏర్పాట్లను పర్యవేక్షించిన జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఈ పురస్కారాన్ని అందించింది. జాతీయ స్థాయి సదస్సులో శ్రీకాకుళం జిల్లా అధికార యంత్రాంగం కీర్తిని ఇనుమడింపజేస్తూ సీఎం చేతులమీదుగా అవార్డు అందుకున్న జాయింట్ కలెక్టర్‌కు సహచర అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కవితను బహిష్కరించినందుకు కేసీఆర్‌కు

హృదయపూర్వక ధన్యవాదాలు

కవితను పార్టీ నుంచి బహిష్కరించినందుకు కేసీఆర్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దుర్మార్గమైన దోపిడీ, పెనుముప్పు నుంచి రక్షించారని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సౌజన్యంతో పాంచజన్యం ఎజెండాతో టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశారు, ఆధారాలు ప్రజల ముందు బయటపెడతానన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికార పక్షం దోపిడీ నిరంతరంగా సాగుతోంది. ఎన్ని కేసులు పెట్టినా, ఇబ్బంది పెట్టినా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.
అధికార పక్షంపై దోపిడీ చేయాల్సిన కవిత... బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నారు. తండ్రి కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్ రావును విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ కు నాలుగో అనుబంధ సంస్థగా టీఆర్ఎస్, రేవంత్ రక్షణ సేనగా పనిచేస్తోంది. కేటీఆర్, హరీశ్ రావుపై నిత్యం గళమెత్తుతున్న టీఆర్ఎస్... కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థ కాకపోతే మరేమిటి..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.
2012లో ఆది కోర్ ఇన్ ఫ్రా కంపెనీకి రేవంత్ రెడ్డి డైరెక్టర్, 2010 లో కవిత డైరెక్టర్, సూదిని సృజన్ రెడ్డి ఇంకో డైరెక్టర్... ఇది కల్పితం కాదు. రూ.1000 కోట్ల కాలువ పని సృజన్ రెడ్డికి వచ్చే వరకు కవిత వదల్లేదు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు భూకంపం వచ్చిన ప్రాంతంలో నిర్మించారని కవిత అన్నారు. కేంద్ర జలసంఘం, జీఎస్ఐ నుంచి అనుమతులు వచ్చిన తర్వాతే 50 టీఎంసీల జలాశయం కట్టాలని నిర్మించారు.కేసీఆర్ ఆదేశాలు, హరీశ్ రావు పర్యవేక్షణలో ఇంజనీర్లు నిర్ణయం తీసుకున్నారు విజిలెన్స్ విభాగం నివేదికలను సీఎంకు పంపుతుంది కానీ, రహస్యంగా తయారు చేసిన ఆ నివేదికలు కవితకు ఎలా వచ్చాయి..? రేవంత్ రెడ్డి ఇచ్చినట్లే కదా... అధికారిక రహస్యాల ఉల్లంఘన కాదా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

నీటి ప్రయోజనాలపై ప్రధాని మోదీని నిలదీస్తారా?

నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ వివక్ష వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నదని ఆరోపించారు. రాష్ట్రానికి చట్టబద్ధంగా దకాల్సిన 968 టీఎంసీల గోదావరి జలాల వినియోగానికి సంబంధించిన అన్ని ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు సాధిస్తామని ప్రధాని వద్ద స్పష్టమైన హామీ తీసుకోవాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 47 టీఎంసీల జలాల హైడ్రాలజీ క్లియరెన్స్ ఇప్పటికే పూర్తయిన సమ్మక-సారలమ్మ ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సీడబ్ల్యూ కొత్త మార్గదర్శకాల పేరుతో వెనకి పంపడం దారుణమని విమర్శించారు. ప్రాజెక్టుకు టీఏసీ అనుమతి మాత్రమే రావాల్సి ఉన్నదని, అలాంటి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేని అసమర్థత ఈ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. కేంద్రం వద్ద తెలంగాణ వాదనను బలంగా వినిపించే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు ఆరు నెలలుగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు గురించి ప్రతి వేదికపై మాట్లాడుతున్నారని, తాజాగా సీఐఐ సదస్సులోనూ గోదావరి-కావేరి అనుసంధానాన్ని పోలవరం నుంచి బనకచర్ల వరకు చేపడుతామని ప్రకటించారని గుర్తుచేశారు.తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాజీపడకుండా స్పష్టమైన వైఖరి తీసుకున్నదని హరీశ్‌రావు గుర్తుచేశారు.

షూటింగ్‌లో కెఎల్‌హెచ్ విద్యార్థి ధనుష్ శ్రీకాంత్‌కు అర్జున అవార్డు



న్యూఢిల్లీ, నవంబర్ 14 పట్టుదలకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తూ కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ విద్యార్థి ధనుష్ శ్రీకాంత్ జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు. బధిర షూటింగ్ (ణమ్ముట రాష్ట్రశీశీఅఅస్త్ర) విభాగంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర ప్రభుత్వం ఆయనకు ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు--2025ను ప్రకటించింది. ఈ నెల 13న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ధనుష్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దీంతో కెఎల్ యూనివర్సిటీ ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరోసారి చాటిచెప్పారు.ప్రస్తుతం ధనుష్ శ్రీకాంత్ కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌లో బీసీఏ (బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సు అభ్యసిస్తున్నారు. విద్యాభ్యాసంతోపాటు క్రీడారంగంలోనూ తన ప్రతిభను నిరూపించుకుంటున్నారు. బధిర షూటింగ్ విభాగంలో ఆయన కనబరిచిన అసాధారణ ప్రతిభ, సాధించిన విజయాలను గుర్తించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ అర్జున అవార్డు--2025తో సత్కరించింది.ఈ సందర్భంగా కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ.. షూటింగ్ క్రీడలో లక్ష్యంపై గురి, ఏకాగ్రత, సమయస్ఫూర్తి, మానసిక స్థైర్యం అత్యంత కీలకమని అన్నారు. నిరంతర సాధనతోనే ఈ క్రీడలో ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

అలాంటి క్రీడలో ప్రత్యేక పరిస్థితులను అధిగమించి జాతీయ స్థాయిలో అత్యున్నత గుర్తింపు పొందడం ధనుష్ శ్రీకాంత్ ప్రతిభకు నిదర్శనమని ప్రశంసించారు.సాధారణ విద్యార్థిగా కళాశాలలో చదువుకుంటూనే క్రీడారంగంలో దేశ అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన అర్జున అవార్డును అందు కోవడం విశేషమని కొనియాడారు. ప్రతిభకు ఎలాంటి పరిమితులు ఉండవని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్య మనుకున్న లక్ష్యాలను సైతం సాధించవచ్చని ధనుష్ తన విజయంతో చాటిచెప్పారని అన్నారు. కెఎల్‌హెచ్ విద్యార్థికి ఇంతటి ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడంపై విశ్వవిద్యాలయ వర్గాలు, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ధనుష్ శ్రీకాంత్ మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ క్రీడా వేదికపై దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.కెఎల్ యూని వర్సిటీ క్రీడల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె. హరికిషోర్ మాట్లాడు తూ.. తమ విశ్వవిద్యాలయంలో క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే పలువురు విద్యార్థులకు 100 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడలను ప్రోత్సహిం చడంలోకెఎల్‌యూనివర్సిటీముందుంటుందని పేర్కొన్నారు.

ఏపీ బ్రాండ్‌తో పెట్టుబడుల వరద..

రాష్ట్రానికి రూ.32 లక్షల కోట్లు: ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, నవంబర్ 14: సీఐఐ పెట్టుబడుల సదస్సు విజయవంతమైందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈరోజు (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు చెప్పారు. రాష్ట్రానికి ఇప్పటి వరకు రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని.. ఇది ఏపీ బ్రాండ్‌కు నిదర్శనమన్నారు. చంద్రబాబు బ్రాండ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహకారంతో ఈరోజు పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందంజలో ఉన్నామన్నారు.గతంలో పరిశ్రమలు ఇక్కడ నుంచి వెళ్లి పోయాయని.. అప్పట్లో కొత్త పరిశ్రమలు రాలేదని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్టుబడుల వరద కొనసాగుతోందన్నారు. రీజినల్ సమ్మిట్ ద్వారా ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం కల్పించామని వివరించారు. పెట్టుబడులకు రక్షణ చట్టం తేవడం చాలా మంచి పరిణామమన్నారు. ఎస్క్రో అకౌంటు క్రియేట్ చేస్తున్నామని.. పెట్టుబడులను ప్రభుత్వమే మానిటరింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు.గతంలో పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు వెళ్లేవని.. ఇప్పుడు ఏపీకి వస్తున్నాయని గంటా అన్నారు. అందరి చూపు ఏపీ వైపే ఉందన్నారు. 2024 ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వచ్చాయని.. ఇటీవల వెలువడిన ఫలితాల్లో వార్ వన్‌సైడ్‌గా కనిపించిందన్నారు. గతంలో ఎన్టీఆర్ కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ వచ్చిందని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు వచ్చినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మంచి ప్రభుత్వం కాబట్టే ప్రజలు ఇలాంటి ఫలితాన్ని ఇచ్చారని.. గ్రామాల్లో కూడా క్లీన్ స్వీప్ చేస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు.

పోలింగ్‌లో ఓటర్ల చిటికెన వేలిపై సిరా గుర్తు..

ఏపీ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం



విజయవాడ, నవంబర్ 14: ఏపీలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్ సమయంలో సిరా గుర్తు వినియోగంపై కీలక నిర్ణయం తీసుకుంది.
ఏపీలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తొలి విడత పోలింగ్‌ను నవంబర్ 26న, రెండో విడత పోలింగ్‌ను 29న, మూడో విడత పోలింగ్‌ను డిసెంబర్ 2 తేదీల్లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ సమయంలో.. ఓటర్ల ఎడమ చేతి చిటికెన వేలిపై సిరా గుర్తును వేయాలని కీలక నిర్ణయం తీసుకుంది.
కాగా.. రాష్ట్రంలో ఇటీవల ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పూర్తి అయిన నేపథ్యంలో.. పోలింగ్ సమయంలో ఓటర్ల చూపుడు వేలిపై వేసిన సిరా గుర్తులు ఇంకా తొలగిపోకపోవచ్చని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికల సమయంలో ఓటర్లు, ఎన్నికల సిబ్బంది.. ఎలాంటి గందరగోళానికి గురవకుండా ఉండేందుకు.. ఓటర్ల ఎడమ చేతి చిటికెన వేలుపై సిరా వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

మా రైతుల ప్రయోజనాలు పట్టించుకోరా?..

డీకేకు మాణిక్యం ఠాగూర్ నిలదీత



కర్ణాటక ప్రభుత్వం చేపట్టాలను కుంటున్న మేకెదాటు ప్రాజెక్టుపై సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమ వుతోంది. ఆ ప్రాజెక్టుపై తమిళనాడు కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు మాణిక్యం ఠాగూర్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రాజెక్టు కోసం పట్టుబడుతున్న కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ఎక్స్‌లో ఆయన తప్పుపట్టారు. తమిళనాడు రైతుల ప్రయోజనాలను డీకే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆ ప్రాజెక్టుకు తుది ఆమోదం ఇవ్వకూడదని కేంద్రాన్ని ఆయన కోరారు.

ప్రాజెక్టు కట్టాలని చూస్తే తమ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం ఎంత వరకైనా పోరాడుతామని హెచ్చరించారు. ప్రతిపాదిత డ్యామ్‌కు చట్టబద్ధంగా ఉన్న అనుమతులను వెంటనే క్లియర్ చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డీకే శివకుమార్ ఇటీవలే మైసూరులో కోరిన నేపథ్యంలో మాణిక్యం స్పందించారు.

ఏపీలో అదృశ్యమైన పిల్లల కోసం ప్రత్యేక కమిటీలు..

అమరావతి, నవంబర్ 14: రాష్ట్రంలో అదృశ్యమైన పిల్లల ఆచూకీ, మానవ అక్రమ రవాణా నిరోధంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తూ మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జీవో జారీ చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 26ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ విడుదల చేశారు. ఈ ఉత్తర్వులను అనుసరించి తదుపరి చర్యలు తీసుకోవాలని గుంటూరులోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.
రాష్ట్ర స్థాయి కమిటీఅదృశ్యమైన పిల్లలు, మానవ అక్రమ రవాణా నిరోధక చర్యల పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయి కమిటీకి మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి / కార్యదర్శి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. డీజీపీ లేదా అదనపు డీజీపీ (సీఐడీ / మిస్సింగ్ చిల్డ్రన్) కో-చైర్‌పర్సన్‌గా ఉంటారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ / డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. రాష్ట్ర నోడల్ అధికారి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ూూుఖ) ఐజీ/ఎస్పీ స్థాయి అధికారి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కార్మిక, పాఠశాల విద్య, వైద్య ఆరోగ్య, సాంఘిక, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ప్రతినిధులు కమిటీలో సభ్యులుగా వ్యవహరించనున్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, రైల్వే పోలీస్ సైబర్ క్రైమ్/జఙుచీూ విభాగాల ప్రతినిధులతో పాటు ఇద్దరు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు చోటు కల్పించారు.జిల్లా స్థాయి కమిటీలుఏపీలోని అన్ని జిల్లాల్లో కలెక్టర్లు/జిల్లా మేజిస్ట్రేట్ల చైర్‌పర్సన్‌గా జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లా కమిటీకి ఎస్పీ ప్రతినిధి కో-చైర్‌పర్సన్‌గా, జిల్లా బాలల రక్షణ అధికారి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. జిల్లా కమిటీలో ూూుఖ, బాలల సంక్షేమ కమిటీ (జజుజ), ణూూూ, రైల్వే పోలీస్, కార్మిక, విద్య, ఆరోగ్య శాఖలు, శిశు సంరక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.కమిటీల ప్రధాన విధులు ఇవే..రాష్ట్రవ్యాప్తంగా అదృశ్యమైన పిల్లలు, అక్రమ రవాణా కేసుల స్థితిగతులను, ఎఫ్ఐఆర్ ల నమోదు, దర్యాప్తు పురోగతిని రాష్ట్ర కమిటీ సమీక్షిస్తుంది. మానవ అక్రమ రవాణాకు అవకాశమున్న సున్నితమైన జిల్లాలు, ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామాలు, రవాణా మార్గాలపై జిల్లా కమిటీలు నిఘా పెట్టనున్నాయి. రక్షించిన పిల్లలను తిరిగి కుటుంబాలకు అప్పగించే ముందు పూర్తి స్థాయి విచారణ జరపడంతో పాటు, కుటుంబ సభ్యుల ప్రమేయమున్న కేసులను ప్రత్యేకంగా సమీక్ష జరపనున్నారు. రక్షించిన పిల్లల ఆధార్ బయోమెట్రిక్ ధృవీకరణ, గుర్తింపు పత్రాల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షణ చేయనుంది. డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థలు, సీసీటీఎన్ఎస్ (జఙుచీూ) అనుసంధానం, అంతర్రాష్ట్ర సమన్వయ వ్యవస్థలను రాష్ట్ర కమిటీ పర్యవేక్షిస్తుంది. రక్షించిన పిల్లలకు పునరావాసం, కౌన్సెలింగ్ కల్పించడంతో పాటు, వారిని తప్పనిసరిగా బాలల సంక్షేమ కమిటీ (జజుజ) ఎదుట హాజరు పరచాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కమిటీలు ప్రతినెలా రాష్ట్ర స్థాయి కమిటీకి నివేదికలు సమర్పించాల్సి ఉంటుందని సర్కార్ స్పష్టం చేసింది.

పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ స్థానానికి పోటీలో ఉండాలి'



తాడేపల్లి : పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ స్థానానికి వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు పోటీలో ఉండాలని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్క సర్పంచ్, వార్డు స్థానాలను పోటీ లేకుండా వదలొద్దని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఈరోజు(శనివారం, నవంబర్ 14వ తేదీ) పార్టీ ముఖ్య నేతలతో సజ్జల టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు హాజరయ్యారు. దీనిలో భాగంగా సజ్జల మాట్లాడుతూ.. ' పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ స్థానానికి పోటీ చేయాలి. ఏ ఒక్క సర్పంచ్, వార్డు స్థానాలను పోటీ లేకుండా వదలొద్దు. ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు తప్పనిసరిగా బరిలో ఉండాలి. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి స్థానంలో గట్టి పోటీ ఇవ్వాలి. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేయాలి. బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలి. అధికార పార్టీ బెదిరింపులు, ప్రలోభాలు, అక్రమాలను ధైర్యంగా ఎదుర్కోవాలి. నామినేషన్ల అడ్డగింతలు, పోలీసుల దౌర్జన్యాలపై వీడియో ఆధారాలు సేకరించాలి. ఎన్నికల అక్రమాలపై తక్షణమే ఫిర్యాదులు చేయాలి. అవసరమైతే న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉండాలి. క్షేత్రస్థాయిలో పార్టీ పరిశీలకులు క్రియాశీలకంగా వ్యవహరించాలి' అని దిశా నిర్దేశం చేశారు.

నాటో సభ్యత్వం కావాలంటే ' డాన్‌బాస్'ను వదులుకోవాల్సిందేనా?



రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా జరుగుతున్న శాంతి చర్చల్లో అమెరికా కీలక ప్రతిపాదన చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం కల్పిస్తే.. తూర్పు ప్రాంతంలోని డాన్‌బాస్ నుంచి తమ బలగాలను ఉపసంహరించుకుంటారా? అని అమెరికా ప్రశ్నించినట్లు ఆయన తెలిపారు. అబుదాబిలో ఇటీవల జరిగిన శాంతి చర్చల్లో తొలిసారిగా ఈ అంశాన్ని అమెరికా ప్రస్తావించిందని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.అంతేకాదు పశ్చిమ దేశాల నుంచి ఉక్రెయిన్‌కు అందించే భద్రతా హామీలపై కూడా చర్చలు జరుగుతున్నాయని జెలెన్‌స్కీ చెప్పారు. నాటో, యూరోపియన్ యూనియన్‌తో చర్చలు పూర్తయి, ఆయా దేశాల నుంచి స్పష్టమైన హామీలు వచ్చిన తర్వాతే ఈ ప్రతిపాదనపై ఉక్రెయిన్ ప్రజల అభిప్రాయం తీసుకుంటామని వెల్లడించారు. దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఇలాంటి నిర్ణయాన్ని తాను ఒక్కడినే తీసుకోలేనని ఆయన స్పష్టం చేశారు.ఇక మరోవైపు యూరప్ భద్రతా వ్యవస్థలో సమూల మార్పులు రావాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ డిమాండ్ చేస్తున్నారు. యూరప్‌కు నిజమైన భద్రత నాటో, యూరోపియన్ యూనియన్ ద్వారానే సాధ్యమని జెలెన్‌స్కీ అభిప్రాయపడ్డారు.
కాగా.. తొమ్మిది నెలల విరామం తర్వాత ఇటీవల అమెరికా మధ్యవర్తిత్వంలో రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలు జరిగాయి. అయితే డాన్‌బాస్‌తో పాటు మరో మూడు ప్రాంతాలపై నియంత్రణ విషయంలో రష్యా పట్టుబడుతోంది. అయితే తమ భూభాగాలను మాత్రం ఎట్టి పరిస్థితులలో వదులుకునే ప్రసక్తే లేదని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది

పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొన్న ఎం.పీ. వద్దిరాజు రవిచంద్ర.



వరంగల్
పశ్చిమాసియాలో ఇంకా కూడా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా క్రూడాయిల్,వంటగ్యాస్ రవాణా,వాటి ఉత్పత్తులు,సరఫరాల కుకొరత, ఆటంకాలు తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం పార్లమెంట్ ప్రాంగణంలోని అనెక్స్ హాలులో శుక్రవారం సమావేశమైంది.సంఘం ఛైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దేశంలో పెట్రోలియం,డీజీల్, వంటగ్యాస్ సరఫరాలకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి సలహాలిచ్చారు. వంటగ్యాస్ కొరత చోటుచేసుకోకుండా వినియోగదారులకు సత్వరమే సేవలందించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు. వృధాలు, వ్యర్థాలను పూర్తిగా అరికట్టాల్సిందిగా,అగ్ని ప్రమాదాలు సంభవించకుండా పకడ్బంధీగా ప్రణాళికలు అవసరమని అధికారులకు ఎంపీ రవిచంద్ర పలు సూచనలు చేశారు. సలహాలిచ్చారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, చమురు సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో పాల్గొన్న వరంగల్ కూడా చైర్ పర్సన్ గుండు సుధారాణి



వరంగల్సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వర్ణోత్సవాలు జరుపు కుంటున్న ఇన్నర్ వీల్ క్లబ్ సోదరీవ ణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస ్తున్నానని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యూ ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి అన్నారు.శనివారం రోజున వరంగల్ బ్యాంక్ కాలనీ లోని ఇన్నర్ వీల్ క్లబ్ లో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలు ఉత్స వాలలో గుండు సుధారాణి పాల్గొని ప్రసంగిం చినారు.ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ తో నాకు ఏనలేని అనుబంధం ఉన్నదని గతంలో నేను కూడా అధ్యక్షురాలిగా పనిచేశానని అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా చేసిన తర్వాతనే తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా, మున్సిపల్ కార్పొరేషన్లో ఫ్లోర్ లీడర్ గా, రాజ్యసభ సభ్యురాలుగా, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా, నగర మేయర్ గా చేశానని ప్రస్తుతం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (ఖఖణూా) చైర్పర్సన్ గా చేస్తున్నానని తెలిపారు. ఈ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ్రాణజ లు సుమతి నాయుడు, డాక్టర్ కస్తూరి ప్రమీల, ఫౌండర్ మెంబర్ నేరెళ్ల శోభ, ప్రెసిడెంట్ రేణుక, సెక్రటరీ రవళి, ఫాస్ట్ ప్రెసిడెంట్లు సునీత, సుజాత, లక్ష్మి తో పాటు క్లబ్ ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు సంఘం 36వ అఖిలభారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయండి

ఈ నెల 15న లక్షలాదిమంది మంది రైతులతో నల్గొండలో జరిగే మహా ప్రదర్శనలో పాల్గొనండి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి:నల్గొండ జిల్లాలో జరిగే 36వ అఖిల భారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రైతులు,కార్మి కులకు పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండలో జరుగుతున్నా యని తెలిపారు.మొదటి రోజు అనగా ఆదివారం నల్లగొండ పట్టణంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ ఉం టుందని ఈ బహిరంగ సభకు ధరూరు మండలంలోని రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. గత 12 సంవత్సరాల కాలంలో దేశంలో వ్యవసాయ రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాల వల్ల వ్యవసాయ రంగం పూర్తిగా ప్రైవేటీకరణ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 70 శాతానికి పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన జనాభాను కాదని, దేశంలోని బడా కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మొదటిరోజు బహిరంగ సభ మిగతా మూడు రోజులపాటు ప్రతివిధ సభ ఉంటుందని ఈ సభలో దేశంలో వ్యవసాయ రంగం వ్యవసాయ రంగంపై ప్రభుత్వాల విధానాలు, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రత్యామ్నాయ విధానాలపై సమగ్ర చర్చ ఉంటుందని తెలిపారు.

శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

సీనియర్ సిటిజన్స్ కమిషన్ చీఫ్ కమిషనర్ జస్టిస్ తిరుమలాదేవి, ప్రముఖ అంతర్జాతీయ ఈ.ఎన్.టి వైద్యులు డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ పి సాంబశివరావు.





వరంగల్
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం సీనియర్ సిటిజన్స్ కమీషన్ చీఫ్ కమీషనర్ జస్టిస్ తిరుమలాదేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన తిరుమలాదేవి కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామంపడపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం దేవాలయమును పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఈ.ఎన్.టి వైద్యులు డా॥ మోహన్ కామేశ్వరన్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. వారి వెంట ఈ.ఎన్.టి సర్జన్ డా॥ ద్వారకానాథ్ రెడ్డి, డా॥ పి. సాంబశివరావు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కమటం వేణుగోపాల్ తదితరులున్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న

వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ వై వి గణేష్ , వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ .

వరంగల్ 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ కార్యాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ శ్రీ వైవీ గణేష్ కు సమాచారం అందించారు సీఎం హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ అధ్యక్షత వహించారు మండల ఎడ్యుకేషన్ అధికారి శ్రీ శ్రీవెంకటేశ్వరావు అతిధిగా పాల్గొ న్నారు. వ్యాఖ్యాతగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టాయ్యాల శ్రీధరచార్యులు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మీసాల ప్రకాష్ గారు మాట్లాడుతూ తన హయాంలో జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ లోని అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తారని సొంత భవనాలు లేని గ్రంథాలయాలకు నూతన భవనాల కట్టించుటకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు పటనాశక్తి ని పెంపొందించడం గ్రంథాలయాలు ఉపయోగిం చుకోవాలని విద్యార్థి విద్యార్థులను కోరారు. అడిషనల్ కలెక్టర్ శ్రీ వైవి గణేష్ మాట్లాడుతూ తన చిన్నతనంలో తాను గ్రంథాలయంలో చదివి తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకున్నారని, గ్రంథాల యాలను పూర్తిగా వినియోగించుకున్నానని పిల్లలకు తెలుపుతూ మీరు కూడా గ్రంథాలయాలు వినియోగించుకోవాలని కోరారు. పర్యావరణం అంటే తనకు ఎంతో ప్రేమని తెలుపుతూ తన చెట్లు నాటే కార్యక్రమాలను చేపడుతున్నారని విద్యార్థిని,విద్యార్థులు కూడా పర్యావరణం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని అందరినీ కోరారు.కార్యదర్శి బుగ్గారెడ్డి గారు ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ యొక్క అభివృద్ధిని తీసుకునే కార్యక్రమాలను



వివరిస్తూ పాఠశాల విద్యార్థుల విద్యార్థులు గ్రంథాలయంలో విరివిరిగా వినియోగించుకో వాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది శ్రీ చిన్న బాబు, అమీనా లక్ష్మీనారాయణ, అశోక్, రాజమౌళి, అరుణ, రజిత,లలిత, ప్రత్యూష,లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమకారులకు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.



వరంగల్
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి ఉద్యమించిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అట్టి ఆందోళన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారు ల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ప్రభుత్వాన్ని హెచ్చరించినారు శనివారం రోజున ఉర్సులో ప్రభుత్వం ప్రకటించిన హామీలతో కూడిన వినతిపత్రంలను వరంగల్ మహా నగర పాలక సంస్థ పారిశుద్ధ ట్రాక్టర్ కు అందజేసినారు మరుపల్ల రవి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారులకు హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అర్హులైన ఉద్యమకారు లకు ప్రతి ఒక్కరికి 250 గజముల ఇంటి స్థలము ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకార్ల సంఘం ఆధ్వర్యంలో అనేక సార్లు ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి కార్యాలయమునకు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు వినతి పత్రం ఇచ్చిన దరఖాస్తు వినతిపత్రంలను అమలు పరచక బుట్ట దాఖలు చేసినందుకు నిరసనగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో రాసిన కాగితాలను చెత్తాచెదారం తీసుకెళ్లే పారిశుద్ధ్య ట్రాక్టర్ సిబ్బందికి అందజేసినారు 3 కార్యక్రమంలో ఉద్యమకారులు మేకల ఎల్లయ్య, నాగవెల్లి సాంబయ్య, అంకం దేవానంద్, మాడిశెట్టి రాజకుమార్, ముసినిపల్లి జమున, కొడి పాక రమాదేవి, చిదురాల సుజాత, సోమ ఉపేంద్ర, కొండపాక లక్ష్మి లు ఉన్నారు.

స్వగ్రామానికి రానున్న మాజీ మావోయిస్టు దంపతులు

ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్: మాజీ మావోయిస్టు వికాస్ నాగ్పురే అలియాస్ అనంత్, వినోద్, రాధాస్వామి తన జీవిత భాగస్వామి రానోతో కలిసి నేడు తన స్వగ్రామం జగిత్యాల జిల్లా కోరుట్లకు రానున్నారు. గత సంవత్సరం నవంబర్ నెలలో మహారాష్ట్ర గోండియా పోలీసుల ముందు 11 మంది సహచరులతో కలిసి వికాస్ లొంగిపోయారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ యం.యం.సి ప్రత్యేక ప్రాంతీయ కమిటీ ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించిన వికాస్ తలపై లొంగిపోయేనటికి 25 లక్షల రూపాయల రివార్డు ఉండగా మిగిలిన వారి పై 64 లక్షల రివార్డు ప్రభుత్వం ప్రకటించింది. వికాస్ లొంగిపోవడం వల్ల రెండు దశాబ్దాల క్రితం జరిగిన ఖైర్లాంజి మారణకాండ, ఎనిమిది ఏళ్ల క్రితం జరిగిన భీమా కోరేగావ్ హింసాకాండ వంటి కేసులలో మావోయిస్టుల ప్రమేయం చుట్టూ ఉన్న రహస్యం వెలుగులోకి వస్తుందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలో గట్టి పట్టున్న వ్యక్తిగా ఉన్నత చదువులు చదివిన విద్యావంతుడిగా వికాస్ కు పేరుంది. యం.యం .సి కమిటీ సభ్యురాలుగా బాధ్యతలు నిర్వహించిన వికాస్ జీవిత భాగస్వామి
. గత ఏడాది లొంగిపోయిన మాజీ మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ రావు, పుల్లూరి ప్రసాద్ లొంగిపోవడాన్ని మీడియా వేదికగా వికాస్ స్వాగతించారు.

ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్ప సత్యనారాయణ జన్మదిన వేడుకలు..

శుభాకాంక్షలు తెలిపిన డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ..





శేరిలింగంపల్లి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ మరియు చీఫ్ కోఆర్డినేటర్ చింతల లీలా ప్రసాద్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, ప్రశాంత్, రాము, బెజవాడ రామ్మోహన్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, వీరేంద్ర, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని పాల్గొని మొవ్వ సత్యనారాయణ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

బాలల దినోత్సవం సందర్భంగా వేములపల్లిలో ప్రత్యేక గ్రామసభ



/నవంబర్ 14/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్ వేములపల్లి మండల కేంద్రంలో, వేములపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో, బాలల దినోత్సవం సందర్భంగా, ప్రత్యేక గ్రామసభ ర్యాలీ నిర్వహి ంచడం జరిగింది ఈ సందర్భంగా పుట్టల సందీప్ కుమార్ మాట్లా డుతూ, గ్రామంలోని ఉన్నటువంటి పాఠశాలలో, మౌలిక సదుపాయాలు వసతుల విషయంలో, గ్రామపంచాయతీ నిధుల ద్వారా, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రమేష్ సార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, అర్జునవాడ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పిట్టల మాధవి, వెంకన్న, వార్డు సభ్యులు నవీద్, పంచాయతీ కార్యదర్శి పాజూరి శ్రీకాంత్, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

42వ డివిజన్ రంగసాయిపేట లో ఘనంగా భారతదేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు.



వరంగల్

భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి (జాతీయ బాలల దినోత్సవం) సందర్భంగా శనివారం రోజున 42 వడివిజన్ రంగశాయిపేట (బొడ్రాయి సెంటర్) లోని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం గార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో రామాలయం డైరెక్టర్లు ఆవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, నాగమయ్య గుడి డైరెక్టర్ శంకేసి అనిల్ కుమార్, మేరవాడ శివాలయం డైరెక్టర్ పాలకుర్తి సుమన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుక రమేష్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, ఆవునూరి రవి, రావుల హరీష్ లతోపాటు రజక సంఘం నాయకులు మునుకుంట్ల రాములు తదితరులు పాల్గొన్నారు

అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



వరంగల్

బాలల దినోత్సవం (భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం) సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులు బాలల దినోత్సవ వేడుకలతో పాటు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 20 మంది విద్యార్థులు ప్రిన్సిపాల్ గా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిఈటి లుగా అందమైన వేషధారణలతో వచ్చి ఉత్సాహంగా వారి వారి విధులను చక్కగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులందరూ బెలూన్లను ఎగురవేసి బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ ఈ స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా మీరు ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం, ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహించడం, పాఠశాల కార్యక్రమాలను నడిపించడం వంటి బాధ్యతలను నిర్వహించారు. ఇది కేవలం ఒకరోజు సరదా కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మీలో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించే గొప్ప అవకాశమని తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠం చెప్పడం వెనుక ఎంతో శ్రమ, ఓర్పు, బాధ్యత ఉంటాయి. కాబట్టి ఉపాధ్యాయుల కష్టాన్ని, వారి విలువను మీరు అర్థం చేసుకుని క్రమశిక్షణతో వ్యవహరించి మంచి వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా ఎదగాలని అన్నారు. మీలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయో గపడతాయి. మీ అందరి జీవితాలు జ్ఞానం, ఆనందం, విజయాలతో నిండాలని ఆశిస్తూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అకస్మిక బదలీ సరి కాదు

వెంటనే ఆపి వెయ్యాలి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా 14 నెలలకే బదిలీ చేయడం ప్రభుత్వం సరైన నిర్ణయం కాదని రాజనాల డిమాండ్ చేశారు 1996లో కడప పులివెందులలో ఫ్యాక్షనిస్టులను ఎదుర్కోవ డంలో తనదైన శైలిలో ముద్రవేశారు జనగామలో ఐఏఎస్ఐ తీవ్రవాది వికారుద్దీన్ ఎన్కౌంటర్లో కీలకపాత్ర పోషించి మెదక్ ఫారెస్ట్ కర్ర స్మగ్లర్లు అంతం చేసి మంచి పేరున్న వి సి సజ్జనర్ 2007లో కాశిబుగ్గ ఒక బాలిక మర్డర్ అయినప్పుడు ఆ క్రిమినల్ నీ చేదించడంలో విజయం సాధించాడు 2008 వరంగల్ ఎస్పీగా ఉన్నప్పుడు కిడ్స్ కాలేజ్ చెందిన స్వప్న, ప్రశాంతి, యాసిడ్ దాడి కేసులో నిందితులను శ్రీనివాస్ సంజయ్ హరికృష్ణ లను శిక్షించి ప్రజలకు ఆడపిల్లలకు ధైర్యాన్ని కల్పించాడు ఆ ఎన్కౌంటర్ తో పోకిరిలు భయంతో ఇండ్లకే పరిమితమయ్యారు ఎన్నో సమస్యలను తన ఒంటివేలుతో పరిష్కరించిన విశ్వనాథ్ చిన్నప్ప సజ్జనార ని వరంగల్ ప్రజలు మరువలేరు గంజాయి, దొంగతనం, డ్రగ్స్ ,నక్సలైట్లను, ఎదుర్కొన్న వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు ఆర్టీసీ ఎండిగా ఆర్టీసీ కార్మికులకు సరియైన న్యాయం చేసి ఆర్టీసీకి మంచి లాభాల్లో వచ్చే విధంగా కృషి చేసిన వ్యక్తి హైదరాబాద్ సిపిగా మహిళా రక్షణ చిన్న పిల్లల రక్షణ మరో జన్మ అనే కార్యక్రమాలు చనిపోయిన వారి అవయవాలను దానం చేయాలి అనే కార్యక్రమాన్ని చేపట్టిన వ్యక్తి ఆన్లైన్లో ,మోసాలు ,జాబు పేర్లతో మోసాలు, అధిక వడ్డీ మోసాలు ఎప్పటికప్పుడు ఎండబెట్ట నా వ్యక్తి హైదరాబాదులో ఆటో డ్రైవర్లకు వన్ మినిట్ ట్రాఫిక్ కార్యక్రమంతో ట్రాఫిక్ నియంత్రణ చేసిన వ్యక్తి హైదరాబాద్లో గణపతి నిమర్జనం శోభయాత్ర లాంటి ఎన్నో కార్యక్రమాలకు లాండ్ ఆర్డర్ తో ఎన్నో సభలను ఆటంకం లేకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా తనదైన శైలిలో సత్తా చూపిన వ్యక్తిగా విసి సర్జనార్ అటువంటి వ్యక్తిని



అకస్మాత్తుగా బదిలీ సరైనది కాదని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు

అయ్యప్ప మాలధారణ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

అయ్యప్ప నామస్మరణతో చండూరులో ఆధ్యాత్మిక సందడి

నూతన ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఏర్పాట్లు పూర్తి

నేటి నుంచి మూడు రోజులపాటు మహోత్సవాలు

ఎమ్మెల్యేతోపాటు 100 మందికి పైగా భక్తులు దీక్ష స్వీకరణ

చండూరు, నవంబర్ 14: అయ్యప్ప స్వామి నామస్మరణతో నల్లగొండ జిల్లా చండూరు పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించన ున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీఎ ాలు, పుష్పాలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.?మహోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



గణపతి పూజతో ప్రారంభించి మండప పూజలు, హోమాలు, ప్రదోష పూజలు, మంగళహారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి భజనలు, నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి.ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అయ్యప్ప మాలధారణ చేశారు. గురుస్వాముల సమక్షంలో సంప్రదాయబద్ధంగా దీక్ష స్వీకరించారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిపి 100 మందికి పైగా అయ్యప్ప మాలలు ధరించారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో భక్తులు దీక్ష స్వీకరించడంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే...



మాలధారణ అనంతరం ఎమ్మెల్యే నూతన అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రతిష్ఠాపన మహోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ నిర్వాహకులను అడిగి పూజా కార్యక్రమాలు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్వామివారి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

?మూడు రోజులపాటు జరిగే మహోత్సవాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠతోపాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు చండూరు పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కూలీ పనులు చేసి కూతురిని చదివిస్తున్న తల్లి

యువకుడి వేధింపులకు ఆత్మహత్య..!



యువకుడి వేధింపులు తట్టుకోలేక ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నారాయణపేట జిల్లాలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా జౌల్లాపురం గ్రామానికి చెందిన హన్మంతు--వెంకటమ్మ దంపతులు తమ కూతురు అనిత (23)ని హైదరాబాద్‌లో డిగ్రీ చదివించారు. గత ఏడాది అనిత తండ్రి హన్మంతు రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఆ తర్వాత అనిత పీజీ చేసేందుకు అప్లై చేసింది.కానీ తండ్రి లేకపోవడంతో తనను ఇక చదివించలేనని పెళ్లి చేస్తానని తన తల్లి చెప్పినా అనిత మాత్రం ప్రభుత్వ ఉద్యోగం వచ్చేదాకా చదువుతానని చెప్పడంతో.. అనితను ఆమె తల్లి కూలీ పనులు చేసి చదివిస్తోంది. అయితే ఈ క్రమంలో అనిత మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన అనిల్ అనే వ్యక్తితో అనిత సన్నిహితంగా ఉండేదని, అతను పెళ్లి చేసుకోమని వేధించడంతో అతన్ని దూరం పెట్టి చదువుకుంటుందని.. కానీ దూరం పెట్టినప్పటికీ అనిల్ వేధింపులు ఆగకపోవడంతో, తీవ్ర మనస్తాపంతో ఉరివేసుకుని అనిత ఆత్మహత్య చేసుకున్నట్టు స్థానికులు పేర్కొన్నారు. ఉద్యోగం వచ్చేదాకా చదువుతానని చెప్పి మధ్యలో నన్ను వదిలేసి వెళ్లిపోయావా బిడ్డా అంటూ అనిత మృతదేహం వద్ద ఆమె తల్లి గుండెలు పగిలేలా రోదిస్తున్న దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టించాయి. అనిత తల్లి ఫిర్యాదు మేరకు అనిల్‌పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఎపెక్‌లో భేటీకానున్న ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్



బీజింగ్: చైనాలో వచ్చే వారం ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సమావేశాలు జరగనున్నాయి. ఆ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హాజరుకానున్నారు. అక్కడ జరిగే భేటీలో ట్రంప్, పుతిన్, జీ జిన్‌పింగ్ .. ముగ్గురు దేశాధ్యక్షులు పాల్గోనున్నారు.అణు నిరాయుధీకరణ, ఇరాన్ అంశాలపై ముగ్గురు నేతలు చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా న్యూక్లియర్ వెపన్స్ తగ్గించే అంశంపై ట్రంప్ చర్చలు జరిపే అవకాశాలు ఉన్నట్లు వైట్‌హౌజ్ ప్రతినిధి ఓలీవియా వేల్స్ తెలిపారు. అణ్వాయుధాల వ్యాప్తి ప్రమాదకరమైందని ఆయన అన్నారు. మూడు శక్తివంతమైన దేశాల మధ్య జరిగే సమావేశాల్లో సమగ్రమైన అగ్రిమెంట్ జరుగుతుందని భావించడం లేదని, అవకాశం ఉంటుందని ఓ సీనియర్ అధికారి చెప్పారు.చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇరాన్ అంశాన్ని ట్రంప్ ప్రస్తావించనున్నట్లు అమెరికా అధికారులు చెప్పారు. కానీ ఉక్రెయిన్ వార్ గురించి ఆయనేమీ మాట్లాడబోరన్నారు. ట్రంప్, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి, కానీ ట్రంప్, పుతిన్ మధ్య చర్చలపై మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు.

సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ గురించి రాయకపోవడం బాధాకరం

హైదరాబాద్ : ఇటీవల ప్రచురితమైన సోనియా గాంధీ ఆత్మకథ లో తెలంగాణ గురించి రాయకపోవడం బాధాకరమని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమాం అన్నారు. దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితం, ఎందరో బలిదానాలు, కేసీఆర్ అకుంఠిత దీక్షతో సాధించుకున్న తెలంగాణ గురించి ఆ పుస్తకంలో ఎందుకు వివరించలేదని ప్రశ్నించారు. సోనియా గాంధీ ఆత్మకథ కాదు తెలంగాణ ప్రజల బలిదానాలు తీసుకున్న ప్రేతాత్మ కథ అని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. నవంబర్ 29 యావత్ తెలంగాణ ఎప్పటికీ మర్చిపోలేని రోజని గుర్తు చేశారు. తెలంగాణ బానిస సంకెళ్లు తెంపిన రోజు ఇప్పటి తరానికి తెలంగాణ ఉద్యమం గురించి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం, రాష్ట్రం ఏర్పాటు కాకపోతే మనం ఎక్కడ ఉండేవాళ్ళమోనని అన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్రం వచ్చింది అంటే దానికి అంకురార్పణ నవంబర్ 29న పడిందని, తెచ్చుకున్న తెలంగాణ కాపాడుకోవాలని కేసీఆర్ స్ఫూర్తిగా నవంబర్ 29 న అల్గునూరు లో ఏర్పాటు చేస్తున్న దీక్ష దివస్ స్ఫూర్తి సభను విజయవంతం చేయాలని కోరారు.

శబరిమల భక్తులకు శుభవార్త..

ఇండియా పోస్ట్ ద్వారా ఇంటికే అయ్యప్ప ప్రసాదం



తిరువనంతపురం (కేరళం), నవంబర్ 14: శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు తపాలా శాఖ ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (ణదీ) శుభవార్త అందించాయి. భక్తులు తిరుగు ప్రయాణంలో ప్రసాదాలను మోసుకెళ్లే ఇబ్బంది లేకుండా, సన్నిధానం నుంచే నేరుగా తమ ఇంటి చిరునామాలకు అరవణ పాయసం, అప్పం తదితర ప్రసాదాలను పంపించుకునేందుకు వీలుగా ఇండియా పోస్ట్ ప్రత్యేక బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేస్తోంది.నవంబర్ 17 నుంచి ప్రారంభం కానున్న 41 రోజుల మండల-మకరవిళక్కు యాత్రా సీజన్ కోసం ఈ ప్రత్యేక సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. శబరిమల ఆలయ ప్రాంగణంలోని దేవస్వం బోర్డు అరవణ, అప్పం కౌంటర్ల పక్కనే తపాలా శాఖ 24 గంటల ప్రత్యేక పార్శిల్ బుకింగ్ కేంద్రాన్ని నిర్వహిస్తుంది. తపాలా శాఖకు చెందిన స్పీడ్ పోస్ట్ పార్శిల్ సేవ ద్వారా దేశవ్యాప్తంగా ఎక్కడికైనా భక్తుల ఇంటి గుమ్మం వద్దకే సురక్షితంగా ప్రసాదాలను డెలివరీ చేస్తారు.భారీ రద్దీ ఉండే సమయంలో భక్తులు తమ వెంట ఎన్ని ప్రసాదం ప్యాకెట్లనైనా తీసుకెళ్లే భారం తప్పుతుంది. సన్నిధానంలో బుక్ చేసుకుంటే, భక్తులు తమ యాత్ర ముగించుకుని ఇంటికి చేరుకునే సమయానికి ప్రసాదం పార్శిళ్లు ఇంటికి చేరుతాయి.దేశవ్యాప్త పోస్టాఫీసుల ద్వారా కూడా: కేవలం సన్నిధానంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల ద్వారా కూడా భక్తులు ప్రసాదాన్ని బుక్ చేసుకుని భారత్‌లోని ఏ ప్రాంతానికైనా పంపించుకునే వెసులుబాటు కల్పించారు.ఈ ఏడాది మండల పూజల కోసం అయ్యప్ప ఆలయ తలుపులు తెరుచుకునే సమయానికి (వచ్చే వారం నుంచి) ఈ ప్రత్యేక పార్శిల్ బుకింగ్ కేంద్రం పనిచేయడం ప్రారంభిస్తుందని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు కె. జయకుమార్, కేరళ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ అమితాబ్ సింగ్ సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. సులభమైన బుకింగ్, సురక్షితమైన ప్యాకేజింగ్, నమ్మకమైన డెలివరీతో ఈ సేవ భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి..

సైక్లింగ్‌తో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించండి: బండారు దత్తాత్రేయ



హైదరాబాద్, నవంబర్ 14 యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైక్లింగ్‌ను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. సైక్లింగ్‌తో శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు అనేక అనారోగ్య సమస్యలను నివారించ వచ్చని అన్నారు.మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 3,700 కిలోమీటర్ల సైక్లింగ్ యాత్ర చేపడుతున్న హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ (హెచ్‌సీజీ) సభ్యులను అలై బలై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. హైదరాబాద్‌లోని రాంనగర్‌లో ఫౌండేషన్ అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ నెల 19న శ్రీనగర్‌లో ప్రారంభం కానున్న ఈ యాత్ర 21 రోజుల పాటు కొనసాగనుంది. రాంబన్, పఠాన్‌కోట్, జలంధర్, అంబాలా, ఢిల్లీ, మథుర, గ్వాలియర్, ఝాన్సీ, సాగర్, లఖ్‌నాదోన్, నాగ్‌పూర్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, కర్నూలు, అనంతపురం, బెంగళూరు, ధర్మపురి, కరూర్, మదురై, తిరునల్వేలి మీదుగా కన్యాకుమారికి చేరుకోనుంది. మొత్తం 3,700 కిలోమీటర్ల దూరాన్ని 21 రోజుల్లో పూర్తి చేయాలని సైక్లిస్టులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బృందంలో ఒక మహిళా సైక్లిస్ట్ ఉండటం విశేషం.యాత్రలో పాల్గొంటున్న ఈగిల్ ఫోర్స్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, ఆర్మీ పాఠశాల ఉపాధ్యాయురాలు సెల్వి, ఉమా మహేశ్వర్ రావు, శ్రీధర్ జిన్నా, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శ్రీకాంత్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది రఘురామ్ సూరిలను బండారు దత్తాత్రేయ ఘనంగా సత్కరించారు. అనంతరం వారి సైక్లింగ్ యాత్రకు జెండా ఊపి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సైక్లింగ్‌ను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సానుకూల ఆలోచనలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. నషా ముక్త్ భారత్, నషా ముక్త్ తెలంగాణ స్ఫూర్తితో డ్రగ్స్‌కు దూరంగా ఉండండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోండి అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఈ యాత్ర అభినందనీయమన్నారు. సైక్లిస్టుల ప్రయాణం విజయవంతంగా, సురక్షితంగా సాగాలని ఆకాంక్షించారు.

సినీ పరిశ్రమలో విషాదం..

ప్రముఖ నటుడు గిరిబాబు కన్నుమూత



హైదరాబాద్, నవంబరు 14: తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు, నిర్మాత గిరిబాబు (80) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో తెలుగు సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి.గిరిబాబు మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, నటీనటులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ సంతాపం తెలియజేస్తున్నారు. తెలుగు సినిమాకు తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఓ విలక్షణ నటుడిని కోల్పోవడం సినీ రంగానికి తీరని లోటని పేర్కొంటున్నారు. అభిమానులు, సినీ ప్రేక్షకులు సైతం ఆయన మృతికి సోషల్ మీడియా వేదికగా నివాళులర్పిస్తున్నారు.

గిరిబాబు అసలు పేరు యర్రా శేషగిరిరావు. 1946 జూన్ 8న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా రావినూతల గ్రామంలో జన్మించారు. నటనపై ఆసక్తితో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఆయన.. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో తెలుగు సహా దక్షిణ భారతదేశంలోని పలు భాషా చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు. ముఖ్యంగా ప్రతినాయకుడి పాత్రల్లో తనదైన విలక్షణమైన నటనతో ప్రత్యేక ముద్ర వేశారు. తెరపై ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషించగల నటుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన కుమారులు రఘుబాబు, బోసుబాబు కూడా సినీ రంగంతో అనుబంధం కలిగి ఉన్నారు.

'జగమే మాయ' సినిమాతో నటుడిగా పరిచయమైన గిరిబాబు.. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనదైన ముద్ర వేశారు. నటనతో పాటు 'సింహ గర్జన', 'మెరుపుదాడి', 'ఇంద్రజీత్' చిత్రాలను నిర్మించారు. 'రణరంగం', 'నీ సుఖమే నే కోరుకున్న' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. ఆయనకు ఇద్దరు కుమారులు రఘుబాబు, బోసుబాబు కాగా.. రఘుబాబు హాస్యనటుడిగా కొనసాగుతున్నారు. ఇక 2023లో విడుదలైన 'అన్నీ మంచి శకునములే' గిరిబాబు నటించిన చివరి చిత్రం. ఆయన అందించిన సినీ సేవలు, పోషించిన వైవిధ్యమైన పాత్రలు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి.



గోల్డ్ రేట్స్ యూటర్న్..

ఒక్కసారిగా పెరిగిన ధరలు

గత వారం రోజులుగా భారత్‌లో తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు నేడు యూటర్న్ తీసుకున్నాయి.
అంతర్జాతీయంగా పసిడి ధరలు పెరగడంతో భారత్‌లోనూ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (జూన్ 9) ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,160కు ఎగబాకింది. క్రితం ముగింపుతో పోలిస్తే ధర ఏకంగా రూ.1,470ల మేర పెరిగింది. 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,350ల మేర పెరిగి రూ.1,40,400కు చేరుకుంది.
నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షల వద్ద స్థిరంగా కొనసాగుతోంది.దేశవ్యాప్తంగా పసిడి ధరలు సగటున రూ.1,450ల మేర పెరిగాయి. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,000కు పెరిగింది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,160గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,400గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,53,310కు ఎగబాకగా, ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,40,550కు పెరిగింది. దేశంలో వెండి ధరలు స్థిరంగానే ఉన్నాయి. వివిధ నగరాల్లో కిలో వెండి ధర రూ.2.6 లక్షల నుంచి రూ.2.7 లక్షల మధ్య ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోలిస్తే 0.6 శాతం మేర పెరిగి 4,330 డాలర్లను దాటింది. ఔన్స్ వెండి మాత్రం మాత్రం 1 శాతం మేర తగ్గి 67 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కోలుకున్న సూచీలు..


390 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్..



సోమవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు మంగళవారం కోలుకున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ కారణంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (95.35) బలపడింది.
కోలుకున్న సూచీలు.. 390 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్..
సోమవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు మంగళవారం కోలుకున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ కారణంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (95.35) బలపడింది. అలాగే బ్యాంకింగ్ సెక్టార్‌లో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి
గత సెషన్ ముగింపు (73,524)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత ఒడిదుడుకులు ఎదుర్కొంది. మధ్యాహ్నం సమయంలో నష్టాల్లోకి జారుకుంది. అయితే చివరి గంటలో కొనుగోళ్ల మద్దతు లభించింది. చివరకు సెన్సెక్స్ 394 పాయింట్ల లాభంతో 73,918 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 119 పాయింట్ల లాభంతో 23,242 వద్ద స్థిరపడిందిసెన్సెక్స్, నిఫ్టీలో పీఐ ఇండస్ట్రీస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోతీలాల్ ఓస్వాల్, ఆర్బీఎల్ బ్యాంక్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి

ఓఎన్‌జీసీ, టైటాన్ కంపెనీ, ఎన్‌టీపీసీ, వొడాఫోన్ ఐడియా, ఇన్ఫోఎడ్జ్ మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 1130 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 809 పాయింట్లు ఆర్జించింది.

గుండె లయ తప్పిందా.. పల్స్ ఫీల్డ్ అబ్లేషన్‌తో రక్ష



మన గుండె ప్రతి క్షణం లయబద్ధంగా పనిచేస్తుంది. సాధారణంగా ఆరోగ్యవంతుల్లో గుండె నిమిషానికి 60 నుంచి 100 సార్లు కొట్టుకుంటూ శరీరంలోని ప్రతి అవయవానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగడానికి గుండెలోని విద్యుత్ సంకేతాలు సమన్వయంతో పనిచేయాలి. అయితే ఈ లయ దెబ్బతింటే గుండె స్పందనలు అస్తవ్యస్తంగా మారతాయి. అలాంటి పరిస్థితుల్లో అత్యంత సాధారణంగా కనిపించే గుండె రిథమ్ వ్యాధినే 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' (ఎఎఫ్ లేదా ఎఫిబ్) అంటారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య మరింతగా పెరుగుతున్నది. ఒకప్పుడు అరుదుగా కనిపించిన ఈ వ్యాధి ఇప్పుడు భారతదేశంలో కూడా వేగంగా విస్తరిస్తున్నది .మధుమేహం, అధిక బరువు, రక్తపోటు, గుండెపోటు నేపథ్యం, నిద్రలో గురక సమస్యలు, జీవనశైలి మార్పులు వంటి అంశాలు ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అయితే ఇది సాధారణ గుండె దడ మాత్రమే కాదు. అది స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. ఈ సమస్యను సమయానికి గుర్తించి, సరైన చికిత్స అందిస్తే పూర్తి స్థాయిలో రుగ్మతను అధిగమించవచ్చు. ఈ వ్యాధి నియంత్రణ కోసం ప్రస్తుతం 'పల్స్ ఫీల్డ్ అబ్లేషన్' అనే అత్యాధునిక చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అసలు ఈ గుండె లయ తప్పడానికి గల కారణాలేంటి? దాని వల్ల కలిగే అనర్థాలేంటి? ఈ సమస్యను గుర్తించే పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలు, 'పల్స్ ఫీల్డ్ అబ్లేషన్' చికిత్సా పద్ధతి పనితీరు, దానివల్ల రోగికి కలిగే ప్రయోజనాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అంటే..

గుండె లయ తప్పడాన్నే వైద్య పరిభాషలో ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అంటారు. గుండెలోని పై రెండు గదులను 'ఏట్రియా' అంటారు. సాధారణ పరిస్థితుల్లో ఇవి క్రమబద్ధంగా సంకోచించి రక్తాన్ని దిగువ గదులైన వెంట్రికల్స్‌కు పంపిస్తాయి. కానీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌లో ఈ గదులు వేగంగా, అసమానంగా కంపించడం ప్రారంభిస్తాయి. ఫలితంగా గుండె పంపింగ్ వ్యవస్థ సమన్వయం కోల్పోతుంది. దీనివల్ల రోగులకు గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తల తిరుగుడు, ఛాతీలో అసౌకర్యం, వ్యాయామ సామర్థ్యం తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కొంతమంది రోగుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. అందుకే వైద్యులు దీనిని 'సైలెంట్ రిథమ్ డిజార్డర్'గా పేరొంటారు.
కలిగే అనర్థాలు

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. గుండెలోని ఏట్రియా సమర్థంగా పనిచేయకపోవడంతో రక్తం నిల్వ ఉండి గడ్డకట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా 'లెఫ్ట్ ఏట్రియల్ అప్పెండేజ్' అనే చిన్న సంచిలో రక్తం గడ్డకడుతుంది. ఈ గడ్డ విడిపోయి మెదడుకు చేరితే స్ట్రోక్ సంభవిస్తుంది.
ఆరోగ్య అధ్యయనాల ప్రకారం, ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ఉన్నవారిలో స్ట్రోక్ ప్రమాదం సాధారణ వ్యక్తులతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు ఎకువగా ఉంటుంది. అంతేకాకుండా గుండె వైఫల్యం, జ్ఞాపకశక్తి క్షీణత, తరచూ ఆసుపత్రి చేరికలు, మరణాల రేటు కూడా పెరుగుతాయి.

నిరంతరంగా అలసటగా అనిపిస్తుందా.



అలసట, జుట్టు రాలడం వంటి సమస్యలను చాలా మంది సాధారణంగా ఒత్తిడి, నిద్రలేమి లేదా జీవనశైలి కారణాలుగా భావిస్తుంటారు. అయితే ఈ లక్షణాలు కొన్ని సందర్భాల్లో థైరాయిడ్ గ్రంథి పనితీరులో లోపాలకు కూడా సంకేతాలుగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో జీవక్రియలు, శక్తి ఉత్పత్తి, జుట్టు పెరుగుదల, మానసిక స్థితి వంటి అనేక కీలక ప్రక్రియలను నియంత్రిం చడంలో థైరాయిడ్ హార్మోన్లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ హార్మోన్లలో అసమతుల్యత ఏర్పడితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మన దేశంలో ముఖ్యంగా మహిళల్లో థైరాయిడ్ సమస్యలు అధికంగా కనిపిస్తున్నప్పటికీ, చాలా సందర్భాల్లో అవి నిర్ధారణ కాకుండానే మిగిలిపోతు న్నాయి. థైరాయిడ్ వ్యాధులు నెమ్మదిగా అభివృద్ధి చెందడం వల్ల ప్రారంభ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. అందువల్ల ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షల్లో భాగంగా థైరాయిడ్ పరీక్షలు చేయించు కోవడం మంచిది.
నిరంతర అలసట..
థైరాయిడ్ సమస్యలకు సంబంధించిన ప్రధాన లక్షణాల్లో నిరంతర అలసట ఒకటి. రాత్రి ఎనిమిది గంటలకు పైగా నిద్రపోయినా రోజంతా నీరసంగా, శక్తిలేనట్టుగా అనిపిస్తే అది థైరాయిడ్ పనితీరులో లోపానికి సంకేతం అయి ఉంటుంది. ముఖ్యంగా హైపోథైరాయిడిజం ఉన్నప్పుడు శరీర జీవక్రియలు మందగించి శక్తి ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫలితంగా అలసట, బద్ధకం ఎక్కువగా కనిపిస్తాయి. జుట్టు రాలడం లేదా జుట్టు పలచబడడం కూడా మరో ముఖ్యమైన హెచ్చరిక సంకేతం. సాధారణంగా ప్రతి ఒక్కరికీ కొంతమేర జుట్టు రాలడం సహజమే. అయితే జుట్టు అసాధారణంగా రాలడం, పొడిగా మారడం, పెళుసుగా తయారవడం వంటి మార్పులు కనిపిస్తే థైరా యిడ్ పరీక్షలు చేయించుకోవడం అవసరం. థైరా యిడ్ హార్మోన్లు జుట్టు పెరుగుదల చక్రాన్ని ప్రభావితం చేయడంతో ఈ మార్పులు చోటుచేసుకుంటాయి.
బరువు పెరగడం..ఆహారపు అలవాట్లలో పెద్దగా మార్పులు లేకపోయినా అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గిపోవడం కూడా థైరాయిడ్ సమస్యలకు సంకేతంగా ఉంటుంది. హైపోథైరాయిడిజం ఉన్నవారిలో జీవక్రియలు మందగించడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. మరోవైపు హైపర్‌థైరాయిడిజం ఉన్నవా రిలో జీవక్రియలు వేగవంతమై బరువు తగ్గుతారు. చర్మం పొడిబారడం, గోర్లు బలహీనపడటం వంటి లక్షణాలు కూడా థైరాయిడ్ అసమతుల్యతతో సంబంధం కలిగి ఉంటాయి. శరీర కణాల పునరుత్పత్తి ప్రక్రియ మందగించడం వల్ల చర్మం తేమ కోల్పోయి పొడిబారుతుంది. అదే సమయంలో గోర్లు బలహీనంగా మారి సులభంగా విరిగే అవకాశం ఉంటుంది.

మానసిక స్థితిలో మార్పులు..

మానసిక స్థితిలో మార్పులు, ఏకాగ్రత లోపం, జ్ఞాపకశక్తి మందగించడం లేదా నిరాశ వంటి లక్షణాలు కూడా థైరాయిడ్ సమస్యలతో ముడిపడి ఉంటాయి. థైరాయిడ్ హార్మోన్లు మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి. అందువల్ల చిరాకు, మూడ్ స్వింగ్స్, ఆలోచనల్లో మందగింపు వంటి సమస్యలు కనిపిస్తాయి. అలసట, జుట్టు రాలడం థైరాయిడ్ లోపాలకు సంబంధించిన తొలి సంకేతాల్లో ముఖ్యమైనవి. అయితే చాలా మంది వీటిని సాధారణ సమస్యలుగా తీసుకుని నిర్లక్ష్యం చేస్తారు. ఒక సాధారణ రక్త పరీక్ష ద్వారా థైరాయిడ్ పనితీరును అంచనా వేసి సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. ముందస్తు నిర్ధారణ ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

కాఫీతో గుండెకు రక్ష



మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.
ఓఓ
రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు.
అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

టెకీ నుంచి టాలీవుడ్ హీరోయిన్‌గా..

‘ఆకాశంలో ఒక తార’ విశేషాలు పంచుకున్న నటి సాత్విక వీరవల్లి!



స్టార్ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా ‘ఆకాశంలో ఒక తార’. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రంలో సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతుండగా, శ్రుతి హాసన్, రుహాని శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్‌తో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నవంబర్ 20న తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో హీరోయిన్ సాత్విక వీరవల్లి సినిమా విశేషాలను పంచుకున్నారు.

ాూ× అఅ ంజూశీతీం జఅఎవశీ 2ాూ× అఅ తన నేపథ్యం మరియు ఈ అవకాశం గురించి సాత్విక మాట్లాడుతూ... తాను యూఎస్‌లో పుట్టి పెరిగానని, ఇంజనీరింగ్, మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత రెండేళ్లు ఇంజనీర్‌గా పనిచేశానని తెలిపారు. అయితే క్రియేటివ్ రంగంలోకి రావాలనే ఆసక్తితో మొదట ‘కాంత’ సినిమాకు ఆడిషన్ ఇచ్చినా కుదరలేదని, ఆ తర్వాత మరో తమిళ సినిమా ఆడిషన్ ద్వారా ఇండియాకు వచ్చానని చెప్పారు. ఆ వెంటనే ‘ఆకాశంలో ఒక తార’ అవకాశం రావడంతో తన ఉద్యోగాన్ని పక్కనపెట్టి నటన వైపు అడుగులు వేసినట్లు వెల్లడించారు. ఇంట్లో తెలుగు వాతావరణం ఉండటంతో భాష త్వరగానే అలవాటయిందని, ఈ సినిమా కోసం ప్రత్యేకంగా లాంగ్వేజ్ ట్రైనింగ్ కూడా తీసుకున్నానని తెలిపారు. తనకు కర్ణాటక సంగీతంలో ప్రవేశం ఉండటంతోపాటు భరతనాట్యం కూడా నేర్చుకున్నానని చెప్పారు.

సినిమా న్యూస్

ధనుష్ ‘ఓం’ తెలుగు ట్రైలర్ విడుదల..

నవంబర్ 20న థియేటర్లలోకి!




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, ‘అమరన్’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ‘ఓం’. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, టాలెంటెడ్ నటీమణులు సాయి పల్లవి, శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన తెలుగు ట్రైలర్‌ను చిత్ర యూనిట్ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది.నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంతో ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, ఉత్కంఠభరితమైన కథాంశం ఈ సినిమా ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇక ఈ చిత్రానికి యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండటం విశేషం. భారీ తారాగణంతో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం నవంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

సౌత్ ఇండస్ట్రీని రప్పాడించేస్తోన్న మహానటి!




మహానటి- సినిమాతో నేషనల్ అవార్డ్ అందుకుని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్. కానీ ఆ తర్వాత అమ్మడి కెరీర్ ఆ రేంజ్ లో సాగలేదు. నియమనిబంధనలకు కట్టుబడి ఉండటంతో వచ్చిన అవకాశాలు వదు లుకుంది. దీంతో రేసులో వెనుకబడుతున్న విషయాన్ని గమనించిన కీర్తి గేర్ మార్చింది. అప్పటి నుంచి మళ్లీ అవకాశాలు పుంజుకున్నాయి. ఈ క్రమంలో హీరోయిన్ పాత్రకే పరిమితం కాకుండా స్టార్ హీరోల చిత్రాల్లోకీలక పాత్రలు సైతం పోషించింది. తాజాగా ఈ బ్యూటీ లైనప్ చూస్తే సౌత్ లో అన్ని భాషల్ని దున్నేస్తున్నట్లే కనిపిస్తోంది. హిట్ సీక్వెల్స్‌కు బ్రేక్.. కొత్త ప్రాజెక్టులతో ప్రభాస్ బిజీ బిజీ! తెలుగు, తమిళం, మలయాళం ఇలా ప్రధాన భాషలన్నింటిలోనూ క్రేజీ ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెట్టారు.సినిమాలన్నీ సెట్స్‌పై ఉండటంతో కీర్తి సురేష్ కాల్షీట్స్ కోసం నిర్మాతలు క్యూ కట్టే పరిస్థితి నెలకొంది. తెలుగులో రౌడీ హీరో విజయ్ దేవరకొండ సరసన -రౌడీ జనార్దన- వంటి పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తోంది. అలాగే అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ -జనవరి 12 విడుదల- చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తమిళ చిత్ర పరిశ్రమలోనూ కీర్తి సురేష్ హవా ఏమాత్రం తగ్గ లేదు. ాశ్రీంశీ =ఝుః - 26 ఏళ్ల తర్వాత తమిళ్లో రీఎంట్రీ ఇస్తున్న రేణూదేశాయ్! ాఃజవతీఅంవఎవత్ ప్రముఖ దర్శకుడు మిస్కిన్‌తో కలిసి నటించిన కోర్ట్ రూమ్ డ్రామా -సత్యవాన్ సావిత్రి- విడుదలకు సిద్ధమవుతోంది. -కన్నివేడి- వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఇటీవలే రిలీజ్ అయిన -డోరతీ- కీర్తి భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఆ ఇమేజ్ కూడా తాజా లైనప్ లో ఉన్న చిత్రాలపై వర్కౌట్ అవుతుంది.మాతృభాష మలయాళంలోనూ కీర్తి సురేష్ సత్తా చాటుతున్నారు.

దాదా ధమాకా’.. బాలయ్య స్వాగ్ లో నర్గీస్ స్టన్నింగ్ గ్లామర్



బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న ‘దాదా’ సినిమా నుంచి ‘దాదా ధమాకా’ ఫస్ట్ సింగిల్ విడుదలైంది. తమన్ స్వరపరిచిన ఈ పాటను బాలకృష్ణ, శ్రీ పూర్ణిమ ఆలపించారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ ఆకట్టుకుంటున్నాయి. పాటలో బాలయ్యతో పాటు నర్గిస్ ఫక్రీ సందడి చేశారు. డిసెంబర్ 24న ‘దాదా’ థియేటర్లలో విడుదల కానుంది. దీఎ: వీ ూతీఝంష్ఝుత్ష్ర । 14 చీశీఙ 2026 12:42ాూవీ ూష్ఝుతీవ: దాదా ధమాకా.. బాలయ్య స్వాగ్ లో నర్గీస్ స్టన్నింగ్ గ్లామర్ నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్ అనగానే మాస్ ఆడియన్స్ లో ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. వీరిద్దరి కలయికలో వస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ ‘దాదా’. ఇప్పటికే ఈ సినిమాపై డీసెంట్ బజ్ ఏర్పడగా, ఇప్పుడు ‘దాదా ధమాకా’ అంటూ సాగే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. జీ మ్యూజిక్ సౌత్ ద్వారా వచ్చిన ఈ పాట పక్కా పార్టీ మూడ్ లో హైలెట్ అయ్యింది. ాతీఉఅటఅఝశ్రీ ×త్వశ్రీఅస్త్రవఅషవ బంవరాతీఉఅటఅఝశ్రీ ×త్వశ్రీఅస్త్రవఅషవ బంవం ఈ పాటకు బాలకృష్ణ పాడడం మరో హైలెట్.

పెళ్లి తర్వాత తొలిసారి కనిపించిన జంట



ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) సీఈవో కావ్య మారన్ ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. నవంబర్ 11న గ్రీస్‌లో వీరి పెళ్లి వేడుక కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో వైభవంగా జరిగింది. పెళ్లి అనంతరం ఈ నూతన దంపతులు ఇండియాకు చేరుకున్నారుచెన్నై ఎయిర్‌పోర్టులో

ఈ క్రమంలో అనిరుధ్, కావ్య కలిసి చెన్నై ఎయిర్‌పోర్టులో కనిపించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీరితో పాటు కావ్య తండ్రి, సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్ కూడా ఉన్నారు. పెళ్లి తర్వాత తొలిసారి ఈ జంట ఇలా కనిపించడంతో అభిమానులు ఆసక్తిగా వీడియోను షేర్ చేస్తున్నారు.

కాగా, అనిరుధ్, కావ్య వివాహ రిసెప్షన్ ఈ నెల 21న చెన్నైలో జరగనుందని తెలుస్తోంది. ఈ వేడుకకు సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. దీంతో ఈ రిసెప్షన్‌పై కూడా ఆసక్తి నెలకొంది.